## RBI యొక్క సూక్ష్మ ఋణ ఫ్రేమ్‌వర్క్ పరిధిలోకి వచ్చే రుణగ్రహీతలకు బ్యాంకుల నిబద్ధత ప్రవర్తనా నియమావళి

సూక్ష్మ ఋణాలకు సంబంధించిన ఖాతాదారుల పరిజ్ఞానం మరియు బ్యాంకులు తమ ఖాతాదారులతో వ్యవహరించేటప్పుడు అనుసరించాల్సిన కనీస ప్రవర్తనా ప్రమాణాల కోసం, ఈ ఋణ పథకం మార్గదర్శకాలను, ఈ ప్రవర్తనా నియమావళి నిర్దేశిస్తుంది. ఇది ఋణ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ఖాతాదారులకు అందిస్తుంది మరియు బ్యాంక్ తన ఖాతాదారులతో ఎలా వ్యవహరించాలో వివరిస్తుంది.

### సూక్ష్మ ఋణ పథకం

సూక్ష్మ (మైక్రోఫైనాన్స్) ఋణం అనేది రూ. 3,00,000 / - (రూ. 3.00 లక్షలు) వరకు వార్షిక ఆదాయం ఉన్న కుటుంబాలకు అనుషంగిక(ప్రత్యామ్నాయ)తనఖాలేని ఋణం. ఈ ఋణం కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కుటుంబం అనగా భర్త, భార్య మరియు అవివాహిత పిల్లలు ఉంటారు.

ఈ రంగం క్రింద రూ. 3,00,000/- (రూ. 3.00 లక్షలు) వరకు వార్షిక ఆదాయం ఉన్న కుటుంబాల కోసం అన్ని రకాల అనుషంగిక తనఖాలేని ఋణాలు వర్గీకరించబడతాయి.

ఈ ఋణాల యొక్క అనుషంగిక స్వభావాన్ని కొనసాగించడానికి అటువంటి రుణాలు పెట్టుబడిదారుడి డిపాజిట్ కు లింక్ చేయబడవు.

### ఋణ చెల్లింపుకు సంబంధించిన నిబంధనలు

ఇప్పటికే ఉన్న ఋణాల యొక్క నెలవారీ తిరిగి చెల్లింపు మొత్తం కుటుంబం యొక్క మొత్తం నెలవారీ ఆదాయంలో 50% మించకూడదు. దీని కోసం, కుటుంబం యొక్క ఇప్పటికే ఉన్న అన్ని ఋణాల మొత్తం పునః చెల్లింపు కోసం నెలవారీ మొత్తం లెక్కించబడుతుంది. నెలవారీ తిరిగి చెల్లింపు మొత్తాన్ని లెక్కించేటప్పుడు, ఋణ మొత్తంతో పాటు సంబంధిత వడ్డీ పరిగణనలోకి తీసుకోబడుతుంది.

కుటుంబ నెలవారీ ఆదాయంలో 50% కంటే ఎక్కువ తిరిగి చెల్లించాల్సిన మొత్తం ఉన్న కుటుంబాలకు కొత్త ఋణాలు పరిగణించబడవు.

క్లయింట్ యొక్క ప్రస్తుత ఋణాన్ని నిర్ధయించడానికి క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీల నివేదికలు అలాగే ఇతర మూలాధారాల (కష్టమర్ల నుండి స్వీయ-ధృవీకరించబడిన కొనుగోళ్లు, బ్యాంక్ ఖాతా స్టేట్‌మెంట్‌లు మొదలైనవి) నుండి ఈ సమాచారాన్ని సేకరించవచ్చు.

ఋణపరిమితి, సంబందిత స్కీం యొక్క నిబంధనలు మరియు పైన తెలపబడిన షరతులకు లోబడి నిర్ధయించబడును .

### వడ్డీ మరియు ఇతర ఛార్జీలు

ఈ ఋణంపై వడ్డీ రేటు స్కీం ప్రకారము నిర్ధయించబడుతుంది. రూ. 25,000/- పైన ఉన్న ఋణాలకు 2% అపరాధ వడ్డీతో, వసూలు చేయబడుతుంది. ఋణ కాల వ్యవధి ఆధారంగా పెనాల్టీ వడ్డీ బకాయిలు నిర్ణయించబడతాయి. రూ. 25,000/- కంటే ఎక్కువ ఋణాల కోసం ఋణం మొత్తంలో ప్రాసెసింగ్ ఛార్జీ మరియు డాక్యుమెంటేషన్ ఛార్జీతో ప్రస్తుత వడ్డీ రేట్లు మరియు ఇతర ఛార్జీల సమాచారం బ్యాంక్ శాఖలు మరియు కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుంది. ఈ రేట్లలో మార్పులు నిర్ణీత సమయంలో ఖాతాదారులకు తెలియజేయబడతాయి.

## ఋణ చెల్లింపు కాలం

ఈ కేటగిరీ ఋణాలకు గరిష్ఠంగా తిరిగి చెల్లించే వ్యవధి, సంబందించిన స్కీం ప్రకారము నిర్ణయించబడింది. ఈ కాలంలో, ఋణ మొత్తాన్ని వడ్డీతో సహా పూర్తిగా నెలవారీగా/ త్రైమాసిక/అర్ధ సంవత్సర/సంవత్సర కాల ప్రకారము తిరిగి చెల్లించాలి. మైక్రోఫైనాన్స్ ఋణ స్కీమ్ గురించి కస్టమర్‌లకు కింది సమాచారాన్ని తెలియపరచడానికి, ఋణ కార్డు దిగువ సమాచారం సేకరణతో జారీ చేయబడుతుంది

1. కస్టమర్ యొక్క గుర్తింపు పత్రం గురించిన సమాచారం

2. వడ్డీ మరియు ఇతర ఛార్జీల సమాచారం

3 పూర్తిగా తిరిగి చెల్లించిన తర్వాత బ్యాంకు అందించిన ఋణానికి సంబంధించిన ఇతర సమాచారం

4. నోడల్ అధికారి పేరు మరియు ఫోన్ నంబర్.

మైక్రోఫైనాన్స్ ఋణాలకు సంబంధించినవి కాకుండా కస్టమర్లకు అందించే ఇతర బ్యాంకింగ్ ఉత్పత్తులు తప్పనిసరిగా కస్టమర్ యొక్క పూర్తి సమ్మతిని కలిగి ఉండాలి మరియు ఇది కస్టమర్ కు జారీ చేయబడిన లోన్ కార్డ్‌లో తప్పనిసరిగా పేర్కొనబడాలి.

ఈ ఋణానికి సంబంధించిన ఫిర్యాదులను బాధ్యతాయుతమైన బ్యాంక్ అధికారులు తగిన సమయంలో పరిష్కరిస్తారు.

మైక్రోఫైనాన్స్ ఋణాలను నిర్ణయించిన గడువు ప్రకారము తిరిగి చెల్లించాలి. వాయిదాలలో డిఫాల్ట్ అయినట్లయితే, బ్యాంకు బకాయి/ల నోటీసును పంపుతుంది, ఆపై చట్టపరమైన చర్యలకు లోబడి ఋణ మొత్తాన్ని రికవరీ చేస్తుంది.

## క్లయింట్ యొక్క వార్షిక కుటుంబ ఆదాయం

కుటుంబ వార్షిక ఆదాయాన్ని అంచనా వేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు బ్యాంక్ ఈ ప్రయోజనం కోసం మార్గదర్శకాన్ని విడుదల చేసింది. ఈ పద్ధతి ప్రతి దరఖాస్తుదారు యొక్క వార్షిక కుటుంబ ఆదాయాన్ని నిర్ణయించడంపై ఆధారపడి ఉంటుంది. ఈ విధంగా నిర్ణయించిన ఆదాయం యొక్క కాపీని కస్టమర్‌కు అందించబడుతుంది. కస్టమర్ కుటుంబ ఆదాయానికి సంబంధించిన సమాచారం క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు పంపబడుతుంది.

*******